


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,7 జూన్ 2025

8 పేజీలు


## ఈ నెల 9న స్టార్టప్ సమ్మిట్ -2025

# అవగాహన సదస్సు

**- నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు లక్ష్యం**
**- నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం : మంత్రి సుభాష్**



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్తను సృష్టించే ఆశయంతో రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ఈ నెల 9న ఉదయం 9:30 గంటలకు రామచంద్రపురంలోని బైపాస్ రోడ్‌లోని విజయ్‌ఫంక్షన్ హాల్‌లో కోనసీమ స్టార్టప్‌సమ్మిట్-2025 పేరిట పెద్ద ఎత్తున సీడాప్ (ఎస్‌ఈఈడిఎపి), ఎంఎస్‌ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ అవగాహన సదస్సు ఏర్పాటు చేసామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పారిశ్రామిక వైభవమే లక్ష్యంగా, కీలక శాఖల భాగస్వామ్యంతో, నైపుణ్యాభివృద్ధికి శిక్షణా తరగతులు, నిపుణులచే సందేహాల నివృత్తి అనంతమైన అవకాశాల కల్పన ద్వారా నిరుద్యోగయువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. పరిశ్రమల స్థాపించాలనుకునే యువతీయువకులకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తూ, పెట్టుబడికి అవసరమైన బ్యాంకింగ్ వ్యవస్థను సమన్వయం చేస్తూ, ఆయా యూనిట్ల స్థాపనకు అవసరమయ్యే అన్నిరకాల అనుమతులు కల్పిస్తామన్నారు.పరిశ్రమలకు అవసరమైన ముడి సరుకులు లభ్యతను సులభతరం చేస్తూ ఉత్పత్తి చేసినవాటికి మార్కెటింగ్ సౌకర్యాలు కూడా కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమానికి జిల్లా కలెక్టర్‌తో పాటు,ఎంపీ హరీష్, సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి, ఎంఎస్‌ఎంఈ చైర్మన్ శివశంకర్, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అన్ని విభాగాల అధికారులు, బ్యాంకింగ్ అధికారులు, యువ

- తరువాయి 2లో..

## పేద వర్గాలకు మెరుగైన వైద్యం అందించడమే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి : శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ప్రతి పేద కుటుంబానికి మెరుగైన వైద్యం అందించి వారి ఆర్థిక తోడ్పాటుకు కృషి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడికొండబాబు పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయనిధి చెక్‌లను శుక్రవారం కాకినాడ జగన్నాధపురం ఎమ్మెల్యే క్యాంప్‌కార్యాలయంలో బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ అనారోగ్యంతో వివిధఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికసహాయంకోసం ఎదురు చూస్తున్న వారికి సీఎం సహాయ నిధి ఆర్థిక సహాయం ఎంతగానో సహాయపడుతుందని, నేడు కాకినాడ అర్బన్ నియోజకవర్గానికి 29కుటుంబాలకు సుమారు 45 లక్షలరూపాయల చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేయడంజరుగుతుందని, ఎవరైనా పేదవారు అనివార్య పరిస్థితులలో ప్రవేట్ ఆసుపత్రులలో చేరి ఆర్థిక ఇబ్బందులకు గురైతే వారి కోసం ప్రభుత్వ ఆసుపత్రిలోనే కార్పొరేట్‌కు ధీటుగా వైద్యసేవలను కూటమి ప్రభుత్వం అందించడం జరుగుతుందని, అందిస్తున్నారని, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిని కూడా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.
తన హయంలో అర్బన్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించే విధంగా

- తరువాయి 2లో..

## యోగాంధ్రలో భాగస్వామ్యం ద్వారానే

# ఆరోగ్యాంధ్ర సాధ్యం

**-జెసి రాహుల్ మీనా**



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యం అవ్వడం ద్వారా ఆరోగ్యాంధ్ర సాధించవచ్చని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్‌మీనా పేర్కొన్నారు. శుక్రవారం సామర్లకోట భీమేశ్వరాలయ ఆవరణలో నిర్వహించిన 11వ.యోగాంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్పతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జెసీ మాట్లాడుతూ రోజుకు కేవలం 30నిముషాల పాటు యోగా చేస్తే శారీరక ధ్రుడత్వం, మానసిక ప్రశాంతత సిద్దిస్తాయాన్నారు. యోగా వల్ల మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని విశాఖపట్నంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోందన్నారు. మే 21 నుంచి జూన్ 21 వరకు నిర్వహించినున్న ఈ యోగా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు బాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

- తరువాయి 2లో..

## మధ్యాహ్నం భోజనం ద్వారా..

# విద్యార్థినీ విద్యార్థులకు పౌష్టికాహారం

**- జిల్లా కలెక్టర్ షాన్మోహన్**
**వాకలపుడి అక్షయపాత్ర ఫౌండేషన్ వంటశాలకు భూమిపూజ**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** శుక్రవారం కాకినాడ రూరల్ మండలం వాకలపూడి వరలక్ష్మి నగర్ నందు అక్షయపాత్ర ఫౌండేషన్ రెండో దశ కేంద్రీకృత వంటశాలకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ

- తరువాయి 2లో..






## రోడ్డు ప్రమాదాలు నివారణకు

# భద్రతాపరమైన అంశాలపై దృష్టి సారించాలి

**-అధికారులను ఆదేశించిన కలెక్టర్ ప్రశాంతి**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రహదారి ప్రమాదాలు నివారించేందుకు సంబంధించి సమర్ధవంతమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, వాటిని ఆచరణలో పెట్టడానికి తగిన ప్రతిపాదనలతో రావాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆర్‌అండ్‌బి అధ్వర్యంలో రహదారి

- తరువాయి 2లో..



# నిత్య యోగ సాధన ద్వారా వత్తిడికి దూరం



-స్వీయ నియంత్రణ కోసం యోగా సాధన చెయ్యాలి
-కడియం నర్సరీలో శనివారం 12వ రోజు యోగంధ్రా కార్యక్రమం -జేసీ చిన్న రాముడు

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** శుక్రవారం జిల్లా స్థాయిలో యోగా సాధన కార్యక్రమం రాజమహేంద్రవరం,ఆర్ట్స్ కళాశాల సమీపంలో, గ్రాంట్ ట్రంక్ రోడ్డు వద్ద శుక్రవారం ఉదయం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, నిత్య యోగా సాధన అనేది స్వీయ నియంత్రణ , క్రమశిక్షణతో కూడిన జీవనవిధానంపై ప్రభావాన్ని సూచిస్తుందన్నారు. అభ్యాసకుడు ప్రతిరోజూ ఆసనం, ప్రాణాయామం, ధ్యానం మరియు జపించడం వంటి సాధనాలను నిత్యం సాధన చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. యోగా యొక్క ప్రధాన సూత్రం మనస్సు, శరీరం మరియు హృదయాన్ని ఏకం చేయడంలో మరియు ఈ సమతుల్యత మరియు ఐక్యత ద్వారా మీలో సామరస్యాన్ని సృష్టించడంలో ఉందనీ జేసి చిన్న రాముడు తెలియ చేశారు.క్రమం తప్పకుండా సాధన చేయడం అనేది సామరస్యాన్ని సృష్టించే అలవాటుగా మారాలన్నారు. మీరు ప్రతిరోజూ మీ ఉన్నత స్వభావాన్ని కలవడానికి కట్టుబడి ఉన్నప్పుడు, మీ నిర్ణయాలు మరియు మీ జీవితం అసలైనవిగా మారుతాయన్నారు. కడియపులంక సత్యదేవ నర్సరీ నందు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రెండోవ జిల్లా స్థాయి యోగా సాధన కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందులో భాగస్వామ్యం అయ్యే వారి కోసం ఆర్ట్స్ కళాశాల సమీపంలో ఆయుష్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 5.30 గంటలకు బస్సు సౌకర్యం కల్పించినట్లు జేసి తెలిపారు. బ్రహ్మ సమ్మాజీ కుమారి మాట్లాడుతూ మార్పును అనుభవించడానికి సమయం పడుతుంది. యోగ తత్వశాస్త్రం ప్రకారం, 40 రోజులు అంటే కొత్త అలవాటును పెంపొందించుకోవడానికి మరియు క్రియ యొక్క ప్రభావాలను నిజంగా అంతర్గతీకరించడానికి పట్టే సమయం. తొలుత యోగ సాధన భంగిమలను యోగ సాధకులకు క్రమ పద్ధతిలో చేయు విధంగా తగు సూచనలను ఇస్తూ యోగ సాధన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగాంధ్ర జిల్లా సమన్వయ కర్త అధికారి పి. కాజియా, జిల్లా ఆయుష్ ఆయుర్వేద అధికారి డా. కె సీహెచ్ రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు , జిల్లా అధికారులు, సిబ్బంది , స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, బ్రాహ్మ కుమారి లు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు నివారణకు

# భద్రతాపరమైన అంశాలపై దృష్టి సారించాలి

మొదటిపేజి తరువాయి

భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పీ డి నరసింహా కిషోర్ అధ్వర్యంలో నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రోడ్డుప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని, వాటిని నివారించే క్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న భద్రత పరమైన అంశాలపై మరింతగా దృష్టి సారించాలని ఆదేశించారు. ఏదైనా ప్రమాదం జరిగితే అందుకు తగిన కారణాలు పూర్తి స్థాయిలో విశ్లేషణ చెయ్యాల్సి అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో అటువంటి ప్రమాదాలు నివారించేందుకు సంబంధించి సమర్ధవంతమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అందుకు జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేయాలని స్పష్టం చేశారు. రహదారుల నిర్మాణం, మరమ్మత్తులు చేపట్టే సందర్భంలో స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ కు అనుగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పనులు జరిగే ప్రాంతానికి 500 మీటర్ల దూరం నుంచి సూచిక లు , తగిన డైవర్షన్ పెట్టడం, వేగ నియంత్రణ కోసం బోర్డులు ప్రదర్శన చెయ్యాలి ఉందన్నారు. జాతీయ రహదారి పై ఎక్కువ ప్రమాదాలు జరగకుండా తగిన లైటింగ్ వ్యవస్థ, బ్లింకర్స్ ఏర్పాటు చేసి చోదకులను అప్రమత్తం చెయ్యడం ముఖ్యం అన్నారు. సైన్ బోర్డులతో పాటు డైవర్షన్ పెట్టడం వలన వేగ నియంత్రణ ప్రమాద నివారణ సాధ్యం అవుతుందని తెలిపారు.

ఎస్పీ డి.నరసింహా కిషోర్ మాట్లాడుతూ, తూర్పు గోదావరి జిల్లా పరిధిలో నల్లజర్ల పరిధిలో అత్యంత ప్రమాద ఘటన చోటు చేసుకునే ప్రదేశంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. జిల్లా పరిధిలో జరిగిన ప్రతి ఒక్క ప్రమాద ఘటన పై శాఖల వారి విశ్లేషణ చెయ్యాల్సి ఉంటుందన్నారు. అప్పుడే భవిష్యత్తులో అటువంటి ప్రమాదాలు నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవడం సాధ్యం అవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్ అండ్ బి అధికారి ఎస్ బి వి రెడ్డి, జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్, పోలీసు, ఎన్ హెచ్, వైద్య ఆరోగ్య, ఇతర సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ గ్రామీణ క్రీడలు ప్రోత్సహించాలి

**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** ఆదరణ కోల్పోతున్న ప్రాచీన సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. మండలంలోని తిరుమాలి గ్రామంలో శుక్రవారం శ్రీ నేరేళ్ళమ్మ జాతరలో భాగంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎడ్లబండ్ల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ పోటీలకు రాష్ట్ర నలుమూలల నుండి 50 జట్లు హాజరు హాజరయ్యాయి.నిర్వాహకులు సీనియర్,జూనియర్ విభాగాలుగా పోటీని నిర్వహించారు.సీనియర్ విభాగంలో ప్రధమ స్థానంలో గుమ్ములేరు,ద్వితీయ స్థానంలో కొవ్వాడ,తృతీయ స్థానంలో కాపవరం, జట్లు నిలిచాయి.వీరికి 12000, 10000, 8000 నగదు బహుమతితో పాటు షీల్డను అందజేశారు.జూనియర్స్ విభాగంలో ప్రధమ స్థానంలో చేయువాడ, ద్వితీయ స్థానంలో దుళ్ళ,తృతీయ స్థానంలో కొప్పవరం జట్లు నిలిచాయి. వీరికి 10000, 8000, 6000 నగదు బహుమతి తో పాటు షీల్డ్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు సూతి బూరయ్య,ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, కూటమి నాయకులు వరుపుల తమ్మయ్య బాబు,జ్యోతుల పెదబాబు,సూది వీర ప్రభాకర్, చందువోలు రాజా,కోరుకొండ నూకరాజు,తోట నాగేంద్ర,గోపి సాయి ఉన్నారు.

# గర్భిణీ స్త్రీకి రక్తదానం

**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వాసుపత్రిలో గర్భిణీ స్త్రీ అస్వస్థతకు గురికావడంతో అత్యవసరంగా రక్తం ఎక్కించ వలసి వచ్చింది.ఈ విషయం తెలుసుకున్న వివేకానంద సేవ సమితి ట్రస్ట్ అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు,సభ్యులు పెండ్యాల రాజు,కలగంట్ల రాజేష్,పళ్ళ రాజేశ్వరరావు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేసి గర్భిణీ ని కాపాడారు.వీరిని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ కో చైర్మన్లు వాగు రాజేష్, జొన్నాడ వీరబాబు సభ్యులు బుగత శ్రీను,పేకేటి బాబి,పిచ్చేటి కృష్ణ,వైద్యులు అభినందించారు.

# అధికారులు గైర్హాజర్‌పై ఎంపీపీ ఆగ్రహం

**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** పలు శాఖల అధికారులు మండల సమావేశాలకు గైర్హాజరు కావడంపై ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన శుక్రవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి పలుశాఖల అధికారులు హాజరు కాలేదుఐసిడిఎస్,ఆర్అండ్ బి,ఏలేరు ప్రాజెక్టు,అటవీ శాఖ,ఎక్సైజ్, మెడికల్,కార్మిక శాఖ అధికారులు గత కొన్ని సమావేశాలుగా డుమ్మా కొడుతున్నారు. అధికారులులేకుండా ఆశాఖల సమస్యలపై ఎలా చర్చించాలని ఎంపీపీ ప్రశ్నించారు. వచ్చే సమావేశానికిరాని అధికారులపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు చిక్కాల రాజ్యలక్ష్మి, సాదే లోవరాజు,ఎంపీటీసీలు, సర్పంచులు, ఎంపీడీవోకేవీ సూర్యనారాయణ,వ్యవసాయ అధికారి బి జ్యోతి,విద్యాశాఖ అధికారి బి అబ్బాయి, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## యోగాంధ్రలో భాగస్వామ్యం ద్వారానే

# ఆరోగ్యాంధ్ర సాధ్యం

మొదటిపేజి తరువాయి

యోగా ప్రతి రోజూ క్రమం తప్పకుండా చేయడం ద్వారా తమ జీవితాలను ఆరోగ్యకరంగా ఉంచ్చుకోవచ్చని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా సూచించారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ..పాఠశాల విద్యార్థులకు యోగా ఒక పాఠ్యంశంగా తీసుకురావాలనిపేర్కొన్నారు .భీమేశ్వరాలయం ఆవరణలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో యోగాసానాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నేటి సమాజంలో ప్రతీ వ్యక్తీ మందులు వేసుకోవడం ద్వారానే నిత్యకృత్యాలు మొదలుపెడుతున్నారన్నారు. ప్రతీ మనిషీ ఆరోగ్యవంతంగా ఉండేందుకు చిన్ననాటి నుంచే యోగా సాధన చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుగతనలభై సంవత్సరాలుగా చేస్తున్న యోగా వలనే నేడు ఏనభై ఏళ్ళ వయస్సులో పరుగు లేడుతున్నారని ఎమ్మెల్యే చినరాజప్ప గుర్తు చేసారు. కార్యక్రమంలో అసిస్టెంట్ టూరిజం అధికారిని పల్లా బత్తుల వసంత మాధవి, తహసీల్దార్ చంద్రశేఖర రెడ్డి, ఎంపీడీవో కరక హిమామహేశ్వరీ, సీఐ కృష్ణ భగవాన్,ఆలయ ఇవో బళ్ల నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం ద్వారా..

## విద్యార్థినీ విద్యార్థులకు పౌష్టికాహారం

మొదటిపేజి తరువాయి

రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ,అక్షయపాత్ర ప్రెసిడెంట్, హరే కృష్ణ మూవ్మెంట్ ఇండియా, సత్య గౌర చంద్ర దాస, ఓఎన్‌జీసీ సీజీఎం ప్రభాల్ సేన్ గుప్తా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సర్ఫేస్ మేనేజర్ రజత్ మల్హోత్రా, సంజయ్ లాల్, ఓఎన్‌జీసీ, ఢిల్లీ సీజీఎం పీవీవీ సత్యనారాయణ మూర్తి తదితరులతో కలిసి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ అక్షయపాత్ర ఫౌండేషన్ రెండో దశ కేంద్రీకృత వంటశాల శంఖుస్థాపన కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజనం కార్యక్రమం ద్వారా పౌష్టికాహారాన్ని సమర్ధవంతంగా అందించేందుకు సీఎస్ఆర్ నిధులు రూ.18.2 కోట్లతో రెండో దశ వంటశాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ వంటశాల ఐఎస్ఓ ప్రమాణాలతో నిర్మించడం జరుగుతుందని రోజుకు మూడు గంటలలో 25 వేల మందికి భోజనాలు తయారు చేసేందుకు విలుగాదీని నిర్మాణం చేపట్టనున్నారని జిల్లా కలెక్టర్ వివరించారు.కార్యక్రమంలో నిస్కించన భక్త దాస ప్రాంతీయ అధ్యక్షుడు - అక్షయపాత్ర ఫౌండేషన్, (ఉత్తర ఆంధ్ర క్లస్టర్), విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం మరియు తూర్పు గోదావరి స్వచ్ఛంద కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9న స్టార్టప్ సమ్మిట్ -2025

## అవగాహన సదస్సు

మొదటిపేజి తరువాయి

పారిశ్రామికవేత్తలు పాల్గొంటార న్నారు. రాష్ట్రంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెంపొందించేందుకు అంకుటిత దీక్షతో ప్రపంచవ్యాప్త పర్యటనలు చేస్తూ లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చేందుకు కృషిచేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీశాఖమంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో 2047 నాటికిఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషిజరుగుతుందన్నారు.ఈ అవకా శాన్ని నిరుద్యోగ యువత యువకులు సద్వినియోగం చేసుకొని కోనసీమ జిల్లాను కొలువుల సీమగా తీర్చిదిద్దే ఈమహా యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగ స్వామ్యులు కావాలని మంత్రి సుభాష్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

## పేద వర్గాలకు మెరుగైన వైద్యం

## అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజి తరువాయి

చర్యలు చేపట్టడం జరిగిందని, జిజిహెచ్ లో రోగుల కోసం 500 పడకల నూతన భవనాన్ని కట్టడం జరిగిందని, గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితోఆభవనాన్ని పూర్తి చేయలేకపోయారని, నేడు కూటమి ప్రభుత్వం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందనిపేర్కొన్నారు.ఈకార్యక్రమంలోకాకినాడసిటీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, మాజీ కార్పొరేటర్ ఒమ్మి బాలాజీ, తెలుగుదేశం నాయకులు తుమ్మల రమేష్, గాది శివరామకృష్ణ, పిర్ల లక్ష్మీ ప్రసన్న, మేడిశెట్టి చిన్ని, చొక్కా గిరి, పాలిక నాని, మూగు రాజు, గుమ్మల చిన్న, మల్లాడి గంగాధరం,వాసంశెట్టిచిట్టప్ప, నులుకుర్తి మోహన్, అంగాడి దుర్గారావు,రిక్కా సంజీవ్, బుల్లోజు ఉమా, కేలంగి ప్రసాద్, కలిదిండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యంత్రాంగంతో కలిసి సేంద్రియ వ్యవసాయం -అంబటి




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : సేంద్రీయ వ్యవసాయంలో నూతన ఆవిష్కరణలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ నూతన విధాన సృష్టికర్త విజయ రామ్ ఆలోచనలను మరింత విస్తృతపరచడం ద్వారా సామాన్య రైతులతో పాటు సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని సేంద్రియ వ్యవసాయ కృషివలుడు అంబటి శివప్రసాద్ అన్నారు. ఈ రంగంలో చేస్తున్న విశేష కృషిని కొనియాడుతూ అంబటి శివప్రసాద్ ను సేంద్రియ వ్యవసాయ విధాన అవగాహన సదస్సు వేదికపై విజయరామ్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు .ఈ సందర్భంగా అంబటి శివప్రసాద్ ప్రసంగిస్తూ పద్మశ్రీ సుభాష్ పాలేకర్ వ్యవసాయ విధానాన్ని అమలు చేస్తూ రెండు తెలుగు రాష్ట్రాలలో ఎంతోమంది రైతులకు మేలు చేస్తున్న విజయ రామ్ అందిస్తున్న నూతన వ్యవసాయ విధానాన్ని జిల్లా యంత్రాంగముతో కలిసి శాస్త్రవేత్తలకు మరియు రైతులకు ప్రత్యేక శిక్షణ ద్వారా సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల ఫలితాలు మరియు ప్రయోజనాలు సమాజానికి రానున్న తరానికి అందించడానికి వీలు ఉంటుందని అన్నారు .తూర్పుగోదావరి జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో ఈ అంశంపై ప్రత్యేక సమాలోచన త్వరలో చేయనున్నట్లు అందుకు విధివిధానాలను జిల్లా అధికారుల సూచనలతో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు అంబటి శివ ప్రసాద్ తెలిపారు. విజయరామ్ స్వీయ పర్యవేక్షణలో సేంద్రీయ వ్యవసాయ విధానం గోసంరక్షణ వంటి అంశాల అమలు వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు .పద్మశ్రీ సుభాష్ పాలేకర్ ఆలోచన విధానాన్ని తెలుగు రైతులకు పరిచయం చేస్తూ వారిలో సేంద్రీయ వ్యవసాయ విధానం వల్ల పొందే లాభాలను వివరించడంలో విజయ రామ్ చేస్తున్న కృషి అద్భుతమని ఆంధ్ర సుభాష్ పాలేకర్ గా విజయ రామ్ ను ప్రస్తావిస్తున్నప్పుడు సభికుల నుండి హర్షధ్వానాలతో సభ ప్రాంగణం మారుమోగింది. గోపాత్రలేని వ్యవసాయం చేయడం హానికరమని దానివల్ల భూతాపం పెరిగి వాతావరణ కాలుష్యానికి కారణమవుతుందని అంబటి ఆవేదన వ్యక్తం చేశారు. సర్వ రోగాలకు కారణం కెమికల్స్ వ్యవసాయమని మంచి అలవాట్లు ఉన్న వారికి సైతం షుగర్ మరియు బిపి వంటి అనేక వ్యాధులు రావడానికి కారణం సేంద్రియ వ్యవసాయం లేకపోవడమేనని అని గుర్తు చేశారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను భుజించిన వారికి ఏ విధమైన రోగాలు రావని వారు ఏ డైట్ చేయనవసరం లేదని నష్టం చేశారు. ప్రతి ఒక్కరూ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న రైతుల నుండి పెద్ద రైతులు వరకు తప్పనిసరిగా గోసం రక్షణ ,భూ సంరక్షణ ,వ్యవసాయ సంరక్షణ, చేయాల్సిన అవసరం ఉందని పలు అంశాలను వివరించారు. గోవును దూరం చేసే వ్యవసాయం విధానం జరుగుతోందని ఇది క్షేమకరం కాదని అంబటి అన్నారు వ్యవసాయ ఉత్పత్తులు పెంచడపై ఉన్న శ్రద్ధ గో సంరక్షణ తో పాటు ఆరోగ్యకర ఆహార ఉత్పత్తుల పై శ్రద్ధ కొరబడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇటీవల రాజమండ్రిలో ఒక వివాహ వేడుకల్లో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వినియోగంతోనే అద్భుతమైన విందును అందించి అందరిని ఆశ్చర్యపరిచారని గుర్తు చేస్తూ ఏ వేడుకైనా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వినియోగంతోనే ఆ పండుగ నిర్వహించుకునేందుకు తమ నుండి పూర్తి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని అంబటి శివప్రసాద్ ప్రకటించారు. గురుదేవులుగా ఆరాధించే విజయరామ్ నేతృత్వంలో తెలుగు రాష్ట్రాలలో సేంద్రియ వ్యవసాయ మరియు గో సంరక్షణ కార్యక్రమాలను అన్ని ప్రాంతాలలో నిర్వహించదలిచామని ఆయన తెలిపారు .కార్యక్రమంలో ఆగ్రో టెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధినేత మధు వల్లూరి, ప్రకృతి రాగా సంస్థ అధినేత కెప్టెన్ మల్లికార్జున రావు, కృష్ణమోహన్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# అయినవిల్లి తహసీల్దార్‌పై దాడిని ఖండిస్తున్నాం - సిపిఎం




**అమలాపురం, మేజర్ న్యూస్** : అయినవిల్లి తహసీల్దార్ సి.నాగలక్ష్మమ్మపై ఒక వ్యక్తి కత్తితో దాడి చేసి హత్యయత్నానికి పాల్పడ్డాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని, ఈ ఘటనకు సంబంధించి విచారణ జరిపి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో కోరారు.

ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని, అధికారులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉందని ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు.

# వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి సాధించిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి



కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ఎన్ ఎస్ ఎస్ విద్యార్థి జి యమునా నాగదేవి పర్యావరణ దినోత్సవం- 2025 సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి సాధించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2025 సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ, కాకినాడ జిల్లాలో 4వ తరగతి నుండి డిగ్రీ వరకు విద్యార్థులకు జిల్లా స్థాయి డ్రాయింగ్ మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ జి యమునా నాగదేవి చక్కని ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో "పర్యావరణ పరిరక్షణ" అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల విజేతలకు పర్యావరణ దినోత్సవ వేడుకలలో జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ డి రవీంద్రనాథ్ రెడ్డి జ్ఞాపికలను మరియు ప్రశంసా పత్రాలను అందించారు. ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థిని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జి ఎన్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టి తేజేశ్వరరావు మరియు అధ్యాపకులు అభినందించారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థలలో 50 శాతం ఫీజు రాయితీ

### - జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సుముఖం



**అమలాపురం, మేజర్ న్యూస్** : జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజె అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ అధ్యక్షుడు మండేల నాగ వెంకట ప్రసాద్ (బాబి), జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొర్లపాటి ప్రదీప్ కుమార్ ల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎం.మహేష్ కుమార్ కు శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ జర్నలిస్టుల ప్రతినిధులతో మాట్లాడుతూ ఫీజు రాయితీ కల్పించడానికి సుముఖత వ్యక్తం చేశారు. గత సంవత్సరం కూడా జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని జిల్లా విద్యా శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చానని తెలిపారు. ఫీజు రాయితీ ఇచ్చే విషయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా అని కలెక్టర్ జర్నలిస్టు యూనియన్ ప్రతినిధులను అడిగారు. గత ఏడాది ఇబ్బందులు ఎదురైందని ఈసారి అటువంటిది లేకుండా ఉత్తర్వులు ఇవ్వాలని అధ్యక్షులు బాబీ కోరారు. తప్పనిసరిగా ఇస్తానని డిఈఓ ను ఫైల్ పుటప్ చేయమని ఆదేశాలు జారీ చేశారు.

ఈ సమావేశంలో డీఐపీఆర్వో లక్ష్మీనారాయణ, జిల్లా కోశాధికారి ఎం.వి. అబ్బాస్, అరిగెల రుద్రా శ్రీనివాస్, రంబాల నాగ సత్యనారాయణ, వట్టికూటి గోవిందరావు పాల్గొన్నారు.

## ఐదు గ్రామాల ఐక్యతే విఘ్నేశ్వర ఎత్తిపోతలకు శ్రీరామరక్ష

### -పుట్టా సోమన్న చౌదరి



**బిక్కవోలు, మేజర్ న్యూస్** : బిక్కవోలు మండలము లోని తుమ్మలపల్లి ఇళ్ల పల్లి రంగాపురం పాకల రంగంపేట మండలం లోని మర్రిపూడి కి చెందిన ఐదు గ్రామాల ఐక్యతే ఇల్లపల్లిలోని శ్రీ విఘ్నేశ్వరా ఎత్తిపోతల పథకానికి శ్రీరామరక్ష అని తూర్పుగోదావరి జిల్లా ఎత్తిపోతల పథకాల అధ్యక్షుడు పుట్టా సోమన్న చౌదరి అన్నారు ఈ ఐదు గ్రామాలకు చెందిన 750 ఎకరాలకు నీరు అందిస్తున్న విజ్ఞేశ్వర ఎత్తిపోతల పథకానికి అంకురార్పణ జరిగి 40 సంవత్సరాలు నిండిన సందర్భంగా శుక్రవారం పాకల గ్రామములో పుట్టా సోమన్న చౌదరికి చిరు సత్కారం చేశారు ఒకప్పుడు కరువుకు పేరొందిన ఐదు గ్రామాలు ఇప్పుడు సస్యశ్యామలం కావటానికి రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ నిర్మించిన విగ్నేశ్వర ఎత్తిపోతల పథకం సహకరిస్తుందని ఈ పథకం విజయానికి ఎందరో కృషి చేశారని వారందరికీ ధన్యవాదాలు అని పుట్టా సోమన్న చౌదరి అన్నారు ఈ పథకం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఒక ఆదర్శ ఎత్తిపోతల పథకంగా పేరు పొందిందని ఈ ఎత్తిపోతల కారణంగానే తాను జిల్లా ఎత్తిపోతల అధ్యక్షని హోదాలో కొనసాగుతున్నానని ఆయన పేర్కొన్నారు ఈ పథకం పరిధిలోని ఐదు గ్రామాలకు చెందిన పది చెరువుల్లో పూడిక తీస్తే రైతులకు మరింత సమృద్ధిగా నీరు అందుతుందని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు అనంతరం రైతులు సోమన్న చౌదరికి విగ్నేశ్వరుని వెండి ప్రతిమను జ్ఞాపికగా అందజేశారు ఈ కార్యక్రమంలో ఎత్తిపోతల పాకల డైరెక్టర్ చీకట్ల భీమ రాజును కూడా రైతులు సత్కరించారు.

# కొవ్వూరు చాగల్లు మండలాల్లో ఆర్డీవో విస్తృత పర్యటన

## -వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు పంపిణీ





**కొవ్వూరు/రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రజలకు అందించే పౌర సేవలు విషయంలో జవాబు దారీతనం పై ప్రభుత్వం ఐ.వి.ఆర్.ఎస్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తోందని, అదే క్రమంలో స్థానిక అన్న క్యాంటీన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు రెవిన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత తెలియ చేశారు. శుక్రవారం కొవ్వూరు, చాగల్లు మండలాల్లో ఆర్డీవో విస్తృత స్థాయిలో క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భూములకు భద్రత, 65 ఏళ్లు నిండిన సీనియర్ సిటిజన్స్ కు ఇంటి వద్దనే నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగు తోందని పేర్కొన్నారు. పేదవాని ఆకలి తీర్చే ఉద్దేశ్యంతో ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ లని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నా క్యాంటీన్ లలో అందచేసే ఆహార పదార్థాలు నాణ్యత , సమయపాలన, తదితర అంశాలపై ప్రజల నుంచి ఫిర్యాదులు నమోదు అవుతున్నట్లు తెలిపారు. ఇదే విషయంపై అన్నా క్యాంటీన్ ద్వారా అందుతున్న ఆహార పదార్థాలు నాణ్యత ప్రమాణాలు గురించి ప్రజలతో మేమైకం అవ్వడం కోసం ఆకస్మిక తనిఖీ చేసి, ఐ వి ఆర్ ఎస్ పై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించినట్లు రాణి సుస్మిత తెలిపారు. ఐవిఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చెయ్యవచ్చు నని, ఇందు కోసం ఇదే క్యూ ఆర్ కోడ్ బహిరంగంగా ప్రదర్శించడం జరిగిందన్నారు. ఏమైనా లోపాలు గుర్తిస్తే ఆహార నాణ్యతపై క్యూ ఆర్ స్కానర్ ద్వారా ఫీడ్‌బ్యాక్‌తో తిరిగి ప్రభుత్వానికి వారి సమస్యలు నివేదించడానికి అందరికీ అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆహార నాణ్యతను తనిఖీ చేసి, ఆహారంపై ప్రజల సమీక్షను సేకరించారు. చాగల్లు మండలం ఉనగట్ల గ్రామంలో రీసర్వే జీటీ పనులను, ఫేజ్ 2 రీసర్వే గ్రౌండ్ ట్రూథింగ్ మరియు వెక్టరైజేషన్ పురోగతిలో ఉందన్నారు. వచ్చే వారంలోగా మిగిలిన 50 శాతం పనులు పూర్తి చేయనున్నట్లు ఆర్డీవో రాణి సుస్మిత స్పష్టం చేశారు.

చాగల్లు మండలం ఉనగట్ల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల ను ఇంటి వద్దనే మే 31 వ తేదీన అందచేసినట్లు తెలిపారు. అదే విధంగా రేషన్ కార్డు దారులైన 65ం , 70ం ఇద్దరు మహిళలు రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇకపై ప్రతినెల ఒకటవ తేదీన పెన్షన్ పంపిణీ, ప్రతి నెల ఒకటవ తేదీ నుంచి 5 వ తేదీ లోగా రేషన్ సరుకుల పంపిణీ ఇంటి వద్దనే చేయనున్నట్లు తెలిపారు. అనంతరం చాగల్లు మండలంలోని ఎంఎల్ఎస్ పాయింట్‌ను తనిఖీ చేసి, అక్కడ స్టాక్ లో ఉన్న బియ్యం చక్కెర మరియు పామాయిల్ నిల్వలు తనిఖీ చేశారు. ఇంటి వద్దనే రేషన్ సరుకులు పంపిణీ చేయడం పట్ల వృద్ధులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ టి. నాగేంద్ర కుమార్, తహసిల్దార్ డి దుర్గా ప్రసాద్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ నాగలక్ష్మమ్మను పరామర్శించిన జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

## – దాడి చేసిన నిందితుడిపై చట్టపరమైన చర్యలకు ఆదేశాలు



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** అయినవిల్లి మండలం తహసిల్దార్ సీహెచ్.నాగలక్ష్మమ్మపై జరిగిన దాడి ఘటనపై జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అయినవిల్లి మండలం తొత్తరమూడి శివారు జోగిరాజుపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి మీసాల సత్యనారాయణ శుక్రవారం సాయంత్రం తహసిల్దార్ కార్యాలయం లోకి ప్రవేశించి, తహసిల్దార్ సిహెచ్. నాగలక్ష్మమ్మపై కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఈ నేపథ్యంలో కలెక్టర్ తహసిల్దార్కి ఫోన్ చేసి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమె ఎడమ చేతిపై చిన్న గాయం అయిందని కలెక్టర్ కి తెలిపారు. ఆమె త్వరగా కోలుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విధి నిర్వహణలో నిమగ్నమైన అధికారిపై అలాంటి దాడి జరగడం బాధాకరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నామని, నిందితుడిపై భారతీయ న్యాయ స్మృతిలోని సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు. అయినవిల్లి సబ్ ఇన్స్పెక్టర్ నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారని తెలిపారు. జిల్లా యంత్రాంగం ఆమెకు అన్ని విధాలుగా మద్దతు ఇస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# తొలగించిన 4500 కాంట్రాక్ట్ కార్మికులకు తిరిగి విధులలో చేర్చుకోవాలి




**కాకినాడ, మేజర్ న్యూస్ :** కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు పరిశ్రమలో తొలగించిన 4500 మంది కాంట్రాక్టు కార్మికులను తక్షణ విధులలో చేర్చుకోవాలని కోరుతూ జూన్ 9న కాకినాడ కలెక్టరేట్ మరియు మున్సిపల్ కేంద్రాలలో జరిగే ధర్నాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు అధ్యక్షతన సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన కేంద్ర కార్మిక సంఘాల సమ్మోహక సమావేశం పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి, ఐ.ఎన్.టి.యు.సి ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజేషన్ సెక్రటరీ తాళ్లూరి రాజు, ఏ.ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు అంజిబాబు, ఏఐటియుసి నగర అధ్యక్షులు తోకల అన్నవరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ చర్యలు వేగవంతం అయ్యాయని, అందులో భాగంగానే కేంద్రం ఆదేశాల మేరకు పరిశ్రమలో పనిచేస్తున్న 4500 మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించారని, సొంత ఘనులు కేటాయించకుండా నష్టాలకు ఉద్యోగులే బాధ్యులని కూటమి ఎమ్మెల్యేలు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. తక్షణం తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను విధులలోకి తీసుకునేంతవరకు పోరాటాలకు కాకినాడ జిల్లా ప్రజలు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు జూన్ 9వ తేదీన కాకినాడ కలెక్టరేట్ మరియు అన్ని మున్సిపల్ కేంద్రాలలో ఆందోళనలు భారీ స్థాయిలో నిర్వహించాలని ప్రజాస్వామిక వాదులకు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోరే వారందరూ, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సన్నాహక సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మలక రమణ, వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, ఏఐసీటియు నాయకులు నరసరాజు, ఐ.ఎఫ్.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు గుబ్బల ఆదినారాయణ, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు రఘువులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు వ్యతిరేకంగా గిరిజనులు ర్యాలీ



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలం ఆకుమామిడికోట గ్రామంలో మావోయిస్టులకు వ్యతిరేకంగా గిరిజనులు ర్యాలీ నిర్వహించారు. ఆకుమామిడికోట గ్రామంలో శుక్రవారం వారపు సంత సందర్భంగా చుట్టుపక్కల లోతట్టు గిరిజన గ్రామాలకు చెందిన యువకులు, ఇతరులు బయటికి వచ్చి మావోయిస్టులకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించినట్టు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సుమారు వందమంది గిరిజనులు పాల్గొన్నారు. మావోయిస్టులు తమ గ్రామాలకు రావద్దని, అభివృద్ధిని అడ్డుకోవద్దని నినాదాలు చేసారు. ఈ ర్యాలీలో మావోయిస్టుల అరాచకాలను ఎండకడుతూ మావోయిస్టులు ఇంతకుముందు చేసిన అరాచకాలు వల్ల అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం చొరవతో ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి ముందుకు వెళుతుందని గ్రహించిన గిరిజనులు మావోయిస్టులకు వ్యతిరేకంగా ప్లకార్డులు, ఫ్లెక్సీలతో ఆకుమామిడికోట వారపు సంతలో ప్రదర్శన నిర్వహించారు.

# పర్యావరణ పరిరక్షణ మానవ జాతి సామాజిక బాధ్యత




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో గల స్థానిక ఎస్.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాలలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎజియస్ – ఐటిసి–డబ్ల్యూఓడబ్ల్యూ ఆర్గనైజేషన్ సంయుక్తంగా పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ వి.యస్.చక్రవర్తి, కరస్పాండెంట్ ఎం.చక్రం, ఛైర్మన్ కె.వి.ఆర్.మూర్తి, డైరెక్టర్లు పి.యసుబాబు, పి.మధుసూదనరావులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎజియస్ – ఐటిసి–డబ్ల్యూఓడబ్ల్యూ ప్రతినిధులు రీజనల్ కోఆర్డినేటర్ రాము సూచనల మేరకు స్కూల్ కోఆర్డినేటర్ దుర్గబాబుతో పాటు సంస్థ ప్రతినిధులు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు శుభ్రత వల్ల కలిగే ఉపయోగాలు వివరించి, మొక్కలు పంచిపెట్టి వాటిని నాటే కార్యక్రమం చేశారు. అలాగే కళాశాల ప్రిన్సిపల్ వి.యస్.చక్రవర్తి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పర్యావరణం వివిధ కారణాల వలన కాలుష్యానికి గురై వివిధ రకాల వ్యాధులకు గురి కావలసి వస్తుందని, మానవ జాతి పర్యావరణం గురించి పట్టించుకోకపోతే మానవ జాతి అంతమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని, కళాశాల ప్రిన్సిపల్ వి.యస్.చక్రవర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో తడిచెత్త, పొడిచెత్త వేరు చేయడం, ఎండిపోయిన మొక్కల చిత్రపటం ఇచ్చి పచ్చటి ఆకులతో నింపడం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కురుమెల్ల లోవరాజు, ఏడ రామకృష్ణ, రోకళ్ళ సత్యనారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# నేడే మెగా యోగా డే



**కాకినాడ, మేజర్ న్యూస్** : కాకినాడ 2వ టౌన్ పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు ఒక కిలోమీటర్ టైటాన్ షోరూం వరకు 5 వేల నుండి 6 వేల మంది ఉపాధ్యాయులతో ఉదయం 6.30 గంటల నుండి 9.00 గంటల వరకు పెద్దఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. యోగాంధ్ర 2025 కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 7న 5 వేల నుండి 6 వేల మంది ఉపాధ్యాయులతో ఉదయం 6.30 గంటల నుండి 9.00 గంటల వరకు కాకినాడ 2 టౌన్ పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు టైటాన్ షోరూం వరకు ఒక కిలోమీటర్ మేర ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు. మెగా యోగ డే నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నెల ఆరో తేదీ శుక్రవారం రాత్రి 8.00 గంటల నుండి 7వ తేదీ ఉదయం 10.00 గంటల వరకు మెయిన్ రోడ్డు ట్రాఫిక్ ను నిలుపుదల చేయడం, ప్రత్యామ్నాయ రోడ్లలో వాహనాలను మళ్లించడంపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులకు, దుకాణాల యజమానులకు ముందుగానే సమాచారం అందించడం జరిగిందని, సాధారణ ప్రజలకు ఇబ్బందులు పడకుండా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని పోలీస్ శాఖను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదేశించారు. జిల్లా ప్రజలకు ఆరోగ్యవంతమైన జీవనశైలి పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా ఈ రోజు శనివారం ఉదయం 6.30 గంటల నుంచి 9.00 గంటల వరకు ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ యోగా కార్యక్రమం కాకినాడ మెయిన్ రోడ్డు 2 వ టౌన్ పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు టైటాన్ షోరూం వరకు ఒక కిలోమీటర్ మేర 5 వేల నుండి 6 వేల మందితో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా యోగాంధ్ర 2025 కార్యక్రమం శనివారం సూర్య కళామందిర్ లో 200 నుండి 300 మందితో, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన్‌లో 300 నుండి 400 మందితో శనివారం ఉదయం 6.30 గంటల నుంచి 9.00 గంటల వరకు ప్రత్యేక యోగాంధ్ర 2025 కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు సులభంగా చేయగల యోగా ఆసనాలు, శ్వాస పద్ధతులను నేర్పిస్తారన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ పిలుపునిచ్చారు.

## పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం



**అమలాపురం,మేజర్‌న్యూస్** : జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం అమలాపురంలోని గడియార స్తంభం వద్ద శుక్రవారం ఉదయం పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక యోగా కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా అనేక శ్వాస నియంత్రణ (ప్రాణాయామ) పద్ధతులు, సులభమైన యోగా ఆసనాలను పశు సంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డా. వెంకటరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడి మాట్లాడుతూ..యోగా మన శరీరానికి ఆరోగ్యాన్ని, మనస్సుకు ప్రశాంతతను అందించే గొప్ప సంపదన్నారు. యోగా ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ఉల్లాసం కలుగుతుందన్నారు. ప్రతి వ్యక్తి కూడా రోజూ కనీసం 30 నిమిషాలపాటు యోగా చేసి జీవనశైలిలో భాగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. యోగా సాధన వల్ల ఒత్తిడి తగ్గిపోతుందని, ఉద్యోగులు మెరుగైన పనితీరు చూపగలరని జేడీ వ్యాఖ్యానించారు.ప్రతి ఉద్యోగి ఆరోగ్యంగా ఉండాలి అనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమం ద్వారా యోగాపై అవగాహన కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ రాణి సంయుక్త, మున్సిపల్ ఉద్యోగులు, పశు సంవర్ధక శాఖ సిబ్బంది, బ్రహ్మకుమారీస్ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుతో

# విద్యుత్ బిల్లులు ఆదా చేసుకోవాలి



– ప్రధానమంత్రి సూర్యగర్ యోజన అవగాహన సదస్సులో వనమాడి కొండబాబు

**కాకినాడ, మేజర్ న్యూస్** : ప్రధానమంత్రి సూర్యఘర్ యోజనతో అనేక ప్రయోజ నాలు ఉన్నాయని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ సూర్యఘర్ ద్వారా పర్యావరణాన్ని కాపాడినవారవుతారని, 1 కేవీ లోడ్ 120 యూనిట్లకు బిల్లు రూ.వెయ్యి వచ్చేదని, సోలార్‌తో రూ. 338లు మాత్రమే వస్తుందని, ఏడాదికి రూ.8 వేల వరకు పొదుపు చేసుకోవచ్చన్నారు. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకుంటే 1 కేవీకి రూ.30 వేలు, 2 కేవీకి రూ.60 వేలు అలాగే 3 కిలోవాట్లకు రూ.78 వేల సబ్సిడీ వస్తుందని ఆయన వివరించారు. ఈ పథకాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కాకినాడలో 10 వేల మంది సోలార్ రూఫ్ ట్యాప్ వేసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కాకినాడ కార్పొరేషన్ అదనపు కమిషనర్ సుధాకర్, ఎలక్ట్రికల్ డి.ఇ ఉదయ భాస్కర్, ఏ.డి. వీరభద్రరావు, ఏఈ లు సునీల్, శ్రీనివాస్, రవి, ప్రసాద్, చక్రపాణి, సూర్యనారాయణ, టిపిఆర్ఓ శైలజ, కాకినాడ సిటీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, తుమ్మల రమేష్, ఉమ్మి బాలాజీ, బచ్చు శేఖర్, చింతా పేర్రాజు, ఎస్.కె.రహీమ్, చింతలపూడి రవి పాల్గొన్నారు.

## తడిక వాగు గ్రామానికి త్రాగునీటి బోరు సామాగ్రి జెకె సిటీ ఆధ్వర్యంలో వితరణ



**చింతూరు, మేజర్ న్యూస్** : చింతూరు మండలంలోని మోతుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో త్రాగునీటికై అవస్థలు పడుతున్న గిరిజన కొండులు చెందినవారు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, జేకే సిటి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్‌ను కలిసి త్రాగునీటి బోరు ఏర్పాటు చేయవలసిందిగా విన్నవించారు. జమాల్ ఖాన్ స్పందించి రిగ్గు వేయించడం జరిగింది. అనంతరం చేతిపంపు, కావలసిన ఇనుప పైపులు గొట్టాలు, హ్యాండిల్ తదితర 30 వేల రూపాయల విలువ చేసే బోర్ హ్యాండిల్ పరికరాలను శుక్రవారం తడిక వాగు గ్రామస్తులకు అందజేశారు. అడిగిన వెంటనే సాగునీటి సమస్యను పరిష్కరించి బోర్ హ్యాండిల్ ను అందజేసిన జమాల్ ఖాన్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఇంచార్జ్ ఎస్‌కే రసూల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సాలమన్ రాజు, గ్రామ కార్యదర్శి కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ వృద్ధాశ్రమంలో మామిడిపండ్లు పంపిణీ



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్** : రమణయ్య పేట ఏపీఎస్పీకి ఎదురుగా ఉన్న ఆదర్శ వయోవృద్ధుల వృద్ధాశ్రమంలో వర్కింగ్ జర్నలిస్టు బిందాన సురేష్ జన్మదినం పురస్కరించుకొని వృద్ధులకు మామిడి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రతి ఏటా పుట్టినరోజు వేడుక వృద్ధుల మధ్య జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ వెలుగుబంట్ల విజయకుమార్, బిందాన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యం



**కాకినాడ, మేజర్ న్యూస్** : రోజురోజుకీ ఎండల తీవ్రం కావడంతో చెమట పట్టడం తద్వారా ఎక్కువగా చర్మవ్యాధులు వచ్చే అవకాశం ఉందని ప్రాణిక్ హీలింగ్ వైద్యురాలు ఎం.వరలక్ష్మి పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో వరలక్ష్మి సౌజన్యంతో వృద్ధులకు పాదరక్షలు, విసనకర్రలు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గజ్జి, తామర వంటి చర్మవ్యాధులు ఈ వేసవిలో వస్తాయని అవి ప్రాణాంతకం కాకపోయినా తీవ్ర అసౌకర్యానికి గురి చేస్తాయని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించని వారికి, అపరిశుభ్రత వాతావరణ వలన ఈ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. చర్మంపై దురద ఏర్పడడంతో చర్మవ్యాధులు ప్రారంభమై అంటువ్యాధిగా ఒకరి నుండి మరొకరికి సోకుతుంది అని అన్నారు. దీని నివారణకు గాను వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని వరలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, కొమ్మూరి శ్రీనివాసరావు, ఎస్.శ్రీనగేష్ తదితరులు పాల్గొన్నారు.

# 2025-26 వార్షిక క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరణ




**-వ్యవసాయ రంగంలో 1,36,618 మంది రైతులకి రూ.820 కోట్ల మేర ఆర్థిక భరోసా**

**-పీఎం సూర్యఘర్ యూనిట్స్ గ్రౌండింగ్ కోసం రుణాలు అందించాలి**

**-జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : ప్రాధాన్యత రంగాల, ఔత్సాహిక పారిశ్రామిక రంగంలో ప్రోత్సాహం అందించడం ద్వారా సమగ్ర అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రేరణ పొందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ . చిన్న రాముడు పేర్కొన్నారు. స్థానిక కలక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం బ్యాంకర్లతో 2025-26 సంవత్సర వార్షిక ప్రణాళిక, నాల్గోవ , ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి జిల్లా సంప్రదింపుల కమిటీ మరియు జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం కు జాయింట్ కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, జిల్లా సంప్రదింపుల సంఘం (కన్సల్టేటివ్ కమిటీ), జిల్లా స్థాయి సమీక్ష సంఘం (రివ్యూ కమిటీ) సమావేశంలో వార్షిక రుణ ప్రణాళికను అనుసరించి గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో వివిధ పథకాలలో, బ్యాంకు సంబంధిత కార్యకలాపాలలో సాధించిన పురోగతి గురించి సమీక్ష జరపడం జరిగిందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో వ్యవసాయ రంగానికి సంబంధించి లక్ష్యానికి మించి 120 శాతం మేర కేటాయింపులు జరిపినట్లు తెలిపారు. ప్రాధాన్యత రంగాలకు కూడా లక్ష్యాన్ని మించి 113% మేర కేటాయింపులు జరిగాయని మొత్తంగా 2023 - 24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2024-25 ఆర్థిక సంవత్సరంలో తూర్పు గోదావరి జిల్లాలో అధిక ప్రగతి సాధించామని చెప్పారు. స్వయం సహాయక సంఘాలకు విరివిగా రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లాలో 1,36,618 మంది రైతులకు 820 కోట్ల రూపాయల మేర రుణాలు అందించాలన్నది లక్ష్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. ముద్ర రుణాలు కింద రూ.863 కోట్లను, పశుసంవర్ధక రంగానికి రూ.269 కోట్లను రుణంగా అందించనున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు ఆర్థిక చేకూర్పు సాధించడం లో రియల్ టైమ్ విధానం లో వారు జీవనోపాధి కల్పన కోసం ఉపయుక్తం కలుగ చేసే రంగాలలో ఆర్థిక చేకూర్పు సాధించడం కోసం సర్వే నిర్వహించి, ఆమేరకు బ్యాంకర్ల కు ప్రతిపాదనలు పంపుతున్నట్లు అధికారులు తెలియ చేయడం జరిగింది. పీఎం సూర్యఘర్ యూనిట్స్ గ్రౌండింగ్ కోసం రుణాలు అందించడం ద్వారా సోలార్ యూనిట్స్ గ్రౌండింగ్ సాధ్యం అవుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. అందులో భాగంగా సామాజిక స్థితి ఆధారంగా సబ్సిడీ పొందే అవకాశం ఉన్నదృష్ట్యా రుణాలు ఇవ్వడం బ్యాంకర్ల చొరవ చూపాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కార్యక్రమాలలో ఇదొకటి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ హెడ్ (యూనియన్ బ్యాంక్) ఏ. మనోజ్, నాబార్డ్ డిడిఎమ్ చక్రధర్ రావూరి, ఎల్ డి ఎమ్ డివి ప్రసాద్ , ఇతర జిల్లా అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# గ్రంధాలయంలో విద్యార్ధులకు సర్టిఫికెట్లు, ప్రశంసాపత్రాలు అందజేత



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : పెద్దాపురం పట్టణంలోని ప్రథమ శ్రేణి శాఖా గ్రంధాలయంలో తూర్పుగోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు నిర్వహించిన వేసవి విజ్ఞాన తరగతులు ది.28-4-2025 నుండి ది.6-6-2025 వరకు అత్యంత వైభవంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్ధులకు కథలు, కథనాలు, సృజనాత్మక కృత్యాలు, క్రాఫ్ట్, వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్‌లపై శిక్షణ ఇవ్వడం జరిగింది. శుక్రవారం ముగింపు సందర్భంగా ఈ వేసవి విజ్ఞాన తరగతులలో పాల్గొన్న విద్యార్ధులకు సర్టిఫికెట్లు, ప్రశంసా పత్రాలు అందజేశారు. తాడిగడప వెంకట రసజ్ఞలక్ష్మీ వాగ్దేవి, రాయవరపు సత్యసాయి, రాయవరపు అయ్యప్ప, మల్లివలస లక్ష్మణ ప్రదీప్, మల్లివలస లక్ష్మీ, ఓంకార్, లేహాన్, కోట హరినాథ్, వీణశ్రీ, మల్లివలస శ్రీరామ్ సుదీప్‌లకు సర్టిఫికెట్లు, ప్రశంస పత్రాలు జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి, పాలంకి నాగరాజు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాళ్ళపల్లి వెంకటేశ్వరరావు, తాడిగడప సుబ్బారావు, గ్రంధాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జిల్లా సమీక్ష సమావేశం




**కాకినాడ, మేజర్ న్యూస్** : కాకినాడ జిల్లా కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి మరియు అనుబంధ సంఘాల జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా కాకినాడ జిల్లా ఇంచార్జిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు సూరిపాక వాసుదేవరావు మాదిగ, కో-ఇంచార్జి పసుపులేటి చిన్నబాబు మాదిగ, విశిష్ట అతిథిగా డా. సుబ్బారావు మాదిగ సమిష్టిగా మాట్లాడుతూ జులై నెల 7 తారీకున ప్రతి మాదిగ పల్లెలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ మరియు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ మానిటరింగ్ కమిటీ సభ్యులు డోకుబోర భద్రం మాస్టర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కాకాడ నూకరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అనంతారపు రాజు మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు వల్లూరి సత్తిబాబు మాదిగ, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు చాట్ల ఆశీర్వాదం మాదిగ, కాకినాడ జిల్లా ఎంఎస్పీ వర్కింగ్ ప్రెసిడెంట్ పలివెల నవీన్ మాదిగ, ఎంఎస్‌పి ప్రధాన కార్యదర్శి దూలపల్లి వెంకటరమణ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి అడసారా హరిబాబు మాదిగ, దేవర సురేష్, మిరియాల వీరబాబు, దుళ్ళపల్లి రవి, తాతపూడి దివాకర్, నరుకుర్తి రాజు, తుమ్మలపల్లి చిన్న, తుమ్మలపల్లి సంతోష్, కొమ్ముకూరి నాగేశ్వరరావు, నురుకుర్తి ఫకీర్, ఎంఈఎఫ్ సభ్యులు బెన్ జాన్సన్, వీర్రాజు, ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## యోగాంధ్రలో పాల్గొన్న కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పెద్దాపురం మున్సిపాల్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని స్థానిక గుర్రాల సెంటర్ వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహం పార్క్ నందు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ రోజుకు 30ని.ల పాటు యోగా చేస్తే శారీరక ధృడత్వం, మానసిక ప్రశాంతత, సిద్ధించడంతో పాటు మానసిక ఆరోగ్యం మెరుగుపడతాదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిఓ ఫణికుమార్, మున్సిపల్ సిబ్బంది అత్తిలి వీర్రాజు, ఆర్ఐ గంగాధర రామారావు, వెంకటలక్ష్మీ, సుజాత, విజయ్ కుమార్, సుబ్రహ్మణ్యం, పలువురు మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మహిళలు, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. దీనికి ముందుగా సెంటర్‌లో ర్యాలీ నిర్వహించారు.

## అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీవెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహొత్సవం





**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్** : రాజవొమ్మంగి కళ్యాణి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ స్వామి అమ్మవారుల విగ్రహాల పున:ప్రతిష్ట జరిగి నేటికి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భం పురస్కరించుకొని స్వామి అమ్మవారులకు ఆలయ ధర్మకర్త అడ్డూరు వీర వెంకట సత్యనారాయణ రాజు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దివ్య దివ్యకళ్యాణ మహొత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ పురోహితులు రవితేజ శర్మ నేతృత్వంలో స్వామివారి కళ్యాణం జరిపించారు. మండల నలు మూలలు నుండి భక్తులు తరలివచ్చి దివ్య కళ్యాణ మహొత్సవంలో పాల్గొని దర్శించుకుని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12:00 నుండి అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 6:00 నుండి విశాఖపట్నం వాగ్దేవి కళానృత్యం వారిచే కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శించారు. ఆలయ ధర్మకర్త ముది మనుమరాలు కార్తీక ప్రత్యేక నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది. అదూరి కృష్ణ, బి వి ఎస్ ఎన్.గుప్తా తదితరులు కార్యక్రమాన్ని పరివేక్షించారు.

## అంతర్జాల బాలల కథా వేదికపై అలరించిన "కోతి కొమ్మచ్చి"

**-కథా సమ్మేళనంలో కథ వినిపించిన రచయిత జి. ప్రమీల**



**పిఠాపురం,మేజర్‌న్యూస్** : అంతర్జాతీయ బాల కథ సమ్మేళనంలో... కోతి కొమ్మచ్చి కథ అలరించింది. తెలుగు రచయిత జి. ప్రమీల అంతర్జాతీయ బాలల కథ వేదికపై కథను వినిపించే ఘనతను సాధించారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అంతర్జాతీయ అధ్యక్షులు కేసిరాజు శ్రీనివాస్ (గజల్ శ్రీనివాస్) ఆధ్వర్యంలో... ముఖ్య సమన్వయకర్త కేశిరాజు రాంప్రసాద్ నేతృత్వంలో నిర్వహించిన అంతర్జాల కథా సమ్మేళనంలో పిఠాపురానికి చెందిన తెలుగు రచయిత గోనిపాటి ప్రమీల తన కథను వినిపించి అందరి మన్ననలు అందుకున్నారు. హైదరాబాద్ కేంద్రంగా ఆంధ్ర సారస్వత పరిషత్ బాలల కథా వేదికపై తాను రచించిన "కోతికొమ్మచ్చి" వినిపించే అవకాశం దక్కిందని రచయిత ప్రమీల తెలిపారు. అంతర్జాతీయ బాలల కదా సమ్మేళన ప్రముఖులు శ్రీనివాస్, రాంప్రసాద్, కాశీ విశ్వనాథ్, గుడిపూడి రాధికా రాణి తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

# ముద్రగడకు క్యాన్సర్

## - చికిత్స చేయించట్లేదని కుమార్తె క్రాంతి ఆందోళన




**కాకినాడ, మేజర్ న్యూస్** : వైసీపీ నేత ముద్రగడ పద్మనాభరెడ్డి ఆరోగ్యంపై ఆయన కుమార్తె క్రాంతి ఆందోళన వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. తన తండ్రి క్యాన్సర్ బారిన పడ్డారని.. తన సోదరుడు గిరి సరైన చికిత్సను చేయించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలిసిన ఓ మాజీ వైకాపా ఎమ్మెల్యే తనను తండ్రిని కలవడానికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారన్నారు. కానీ గిరి, అతని మామ నా తండ్రిని కలవడానికి అనుమతించలేదని ట్వీట్‌లో తెలిపారు.తన తండ్రి ఆరోగ్యం గురించి ఎటువంటి సమాచారం లేదని క్రాంతి ఆందోళన వ్యక్తం చేశారు. తమ దగ్గరి బంధువులకు, ముద్రగడ సన్నిహితులకూ కూడా ఎటువంటి సమాచారం ఇవ్వలేదని క్రాంతి చెబుతున్నారు. గిరి, అతని బంధువుల ముద్రగడను బంధించి, ఒంటరిగా ఉంచుతున్నారని తెలిసిందని.. ఎవరూ ముద్రగడను సంప్రదించడానికి, మాట్లాడటానికి అనుమతించడం లేదని ఆరోపించారు. ఇది దారుణమని.. ఎంత మాత్రం సహించే విషయం కాదని క్రాంతి స్పష్టం చేశారు. రాజకీయ కారణాల కోసం ఇలా చేస్తున్నట్లయితే వదిలిపెట్టనని సోదరుడు గిరికి క్రాంతి హెచ్చరించారు. తన తండ్రి మెరగైన వైద్యం పొందడానికి అర్హుడని స్పష్టం చేశారు.

ఎన్నికల సమయంలో ముద్రగడ పద్మనాభానికి వ్యతిరేకంగా క్రాంతి మాట్లాడారు. జనసేన పార్టీలో చేరారు. అప్పట్లో ముద్రగడ కూడా తన కూతురుకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. అప్పటి నుంచి ఇరు కుటుంబాల మధ్య సంబంధాలు లేనట్లుగా తెలుస్తోంది. అయితే ముద్రగడకు అనారోగ్యంగా ఉన్నా బయటకు చెప్పకపోవడం, కుమార్తెను చూసేందుకు అనుమతించకపోవడం వివాదాస్పదమవుతోంది. ఇటీవల వెన్నుపోటు దినంలో చాలా మంది పాల్గొన్నారని అందరికీ థ్యాంక్స్ చెబుతూ ముద్రగడ పేరుతో లేఖ బయటకు వచ్చింది. అనారోగ్యం వల్ల తాను పాల్గొనలేకపోయానని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ముద్రగడ వ్యవహారాలన్నీ వైసీపీ నేత ఆయన కుమారుడు గిరి చూసుకుంటున్నారు.

# ప్రముఖ కవి చిందాడ చిన్నోడికి ఘన సత్కారం



**పిఠాపురం, మేజర్ న్యూస్** : పిఠాపురం పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత, కవి చిందాడ చిన్నోడుని పిఠాపురం నియోజకవర్గ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిసిఈడబ్ల్యూఏ- పీ సేవా) వ్యవస్థాపకులు అధ్యక్షులు చామంతి నాగేశ్వరరావు, చందు బాబురావు మరియు సంఘ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. తెలుగు భాషా సాహిత్యానికి చిన్నోడు చేస్తున్న సేవలకు గుర్తింపుగా... జూన్ 2 2025 న పిఠాపురం శ్రీ సూర్యరాయ గ్రంథాలయ ప్రాంగణంలో పీ సేవా ఆవిర్భావ దినోత్సవంలో ఆయన సేవలను గుర్తించి సన్మానించారు. చిన్నోడు ప్రస్తుతం పిఠాపురం మండలం మల్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. 2024 -25 సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి తెలుగు పాఠ్యపుస్తక రచయితగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. రాష్ట్ర స్థాయిలో అనేక సాహిత్య సదస్సుల లో పాల్గొని పత్ర సమర్పణ చేశారు. జిల్లాస్థాయిలో తెలుగు డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్‌గా పని చేస్తున్నారు.

ఈ సదస్సులో ప్రధానోపాధ్యాయులు గాజుల మురళి భాస్కర్, ఎమ్ ఈఓ నామా ఏసుదాసు, బెండపూడి ప్రసాద్, ఏడిద రమేష్ ,దాకె అప్పలరాజు, కొండేపూడి శంకర రావు, కొల్లు లోవరాజు, వై.రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పురుషోత్తపట్నం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం




ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామివారి జీవ శిలా ధ్వజస్తంభ, అలాగే బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, పోతురాజు, మహాలక్ష్మి అమ్మ, గుట్ట ముసలమ్మ తల్లి, గ్రామ దేవతల యంత్ర ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం రెండవ రోజు అయిన శుక్రవారం విగ్రహాల ఊరేగింపు,చండి యాగం, నవగ్రహ హోమములు, సామూహిక కుంకుమ అర్చన జరిగాయి అని, అనంతరం భక్తులు తీర్ద ప్రసాదాలు స్వీకరించడం జరిగింది అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఏడవ తారీఖు శనివారం రోజున ఉదయం ఎనిమిది గంటల 40 మూడు నిమిషాలకు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 8వ తారీఖున ఉదయం 10:30 నుంచి ఆడబిడ్డలు అమ్మవారికి బోనాలు చెల్లించే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో ఎక్కువమంది భక్తులు పాల్గొని, స్వామివారి మరియు అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము అని, గ్రామ ఆలయ అభివృద్ధి నిర్వహణ కమిటీ అర్తిమాల రామచంద్రరావు, కుందూరు రామిరెడ్డి, చేకూరి వెంకట రమేష్, రాయపాటి రాధా, మార్తల రామిరెడ్డి, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విజ్జిగిరి రాంబాబు, అన్నం ఏడుకొండలు రెడ్డి, విజ్జిగిరి రవితేజ, బారెడ్డి లక్ష్మారెడ్డి, సారెడ్డి శ్రీనివాసరెడ్డి, దుద్దుకూరి శ్రీనివాసరావు, పుట్టి వెంకట వాసుదేవరాయులు, గొంగటి వెంకట్రామిరెడ్డి, సారెడ్డి ఏడుకొండలు, భోగాల చెన్నారెడ్డి, అన్నం జైచంద్ర రెడ్డి, పుట్టి శ్రీనివాసరావు, చేకూరి రామకృష్ణ, సారెడ్డి ఏడుకొండలరెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా తెలియజేసారు.

# బీపీని అశ్రద్ధ చేయరాదు



**కాకినాడ, మేజర్ న్యూస్** : ప్రతి వ్యక్తి శరీరంలోని రక్తంలో కొంత ప్రెషర్ ఉంటుందని ఇది అవసరానికి మించితే అధిక రక్తపోటు అని దీంతో పలు దీర్ఘకాలిక రోగాలు వేధిస్తాయని పిఎంపి వైద్యులు కుమార్ యాదవ్ పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. బీపీ పెరగడం వలన మూత్రపిండాలు దెబ్బ తినడం, గుండె జబ్బులు వచ్చే అవకాశం ఉందన్నారు. మానసిక ఒత్తిడి, అధిక బరువు, అధికంగా ఉప్పు వాడటం, సమయానికి నిద్రకు ఉపక్రమించకపోవడం, ఆహారం తీసుకోకపోవడం, మధుమేహం వ్యాధి, మద్యపానం, ధూమపానం వలన బీపీ వస్తుందన్నారు. ఆయాసం, కళ్ళు తిరగడం, తలనొప్పి, చెమటలు పట్టడం, గుండె దడ బీపీ లక్షణాలని అన్నారు. దీనిని మందులతో నియంత్రంచవచ్చని అన్నారు. బీపీ స్థాయిని బట్టి పవర్‌ను పెంచడం లేదా తగ్గించవచ్చు అని అన్నారు. బీపీ ఉన్నవారు ఉప్పు తక్కువగా వాడాలని, పచ్చళ్ళు, అప్పడాలు వంటివి తినరాదని అన్నారు. మందులు సక్రమంగా వేసుకోవాలని, రోజు వ్యాయామం చేయాలని కుమార్ యాదవ్ తెలిపారు. అనంతరం బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 8న రామకృష్ణ మిషన్ ప్రత్యేక వైద్య శిబిరం

**రంపచోడవరం, మేజర్ న్యూస్** : రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల సిరిగిందలపాడు శాఖ (రంపచోడవరం) ఆధ్వర్యంలో ఈనెల 8న ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయానందజీ శుక్రవారం తెలిపారు. ఈనెల ఈనెల 8వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ప్రత్యేక వైద్య శిబిరం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో గుండెకు సంబంధించిన వ్యాధులు, ఆయాసం, దడ, బిపి, షుగర్, చెవి, ముక్కు, గొంతు, ఎముకలు, కీళ్లు, ఫిట్స్, చర్మవ్యాధులతో పాటు స్త్రీల వ్యాధులు, పిల్లల వ్యాధులు, సామాన్య రోగాలకు ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. డాక్టర్ల సలహా మేరకు రోగులకు ఇసీజీ, ఎక్స్ రే, రక్త పరీక్షలు, ఫిజియోథెరపీ నామమాత్రపు రుసుముతో చేస్తారన్నారు. అలాగే పరమహంస యోగానంద నేత్రాలయం వేమగిరి వారిచే కంటి వైద్య సేవలు అందిస్తారన్నారు. అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు ఉచితంగా చేస్తారని, కళ్ళజోళ్ళు ఇస్తారని, రోగులు వారి వెంట ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు తీసుకొని రావాలన్నారు. ఈ వైద్య శిబిరంలో దంత వైద్య సేవలు అందిస్తారని స్వామీజీ తెలిపారు. వైద్య శిబిరానికి హాజరయ్యే రోగులు పాత చీటీలు, రిపోర్టులు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా స్వామిజీ విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ఎద్దాపురం, మేజర్‌న్యూస్** : తాటిపర్తి గ్రామానికి చెందిన పొతాబత్తుల వీరవెంకట సత్యనారాయణ (39) 5వ తేది రాత్రి దివిలి పులిమేరు గ్రామాల మధ్యలో సైకిల్‌పై వచ్చుచుండగా, మార్గమధ్యలో కుక్క అడ్డుపడడంతో రోడ్డుపై వెల్లకిల పడి మృతి చెందారు. మృతునికు తల్లి, భార్య ముగ్గురు కుమార్తెలు కలరు. ఎస్సై వి.మౌనిక కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామివారి క్షేత్ర పాలకుడైన రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా వేణుగోపాలస్వామివారికి ఆలయ అర్చక బృందం అభిషేకం, సాయంత్రం కళ్యాణ మహోత్సవంలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, పాద ప్రక్షాళన, వస్త్ర సమర్పణ, గోదానం, మధుప్రాశన, లజ్ఞాష్టకములు, కన్యాదానం, మాంగళ్య ధారణ, యజ్ఞోపవీత ధారణ, తలంబ్రాలు, బ్రహ్మ ముడి, మాలా పరివర్తనం,మహదాశీర్వచనము, నీరాజన మంత్రపుష్పములు,ు తీర్థ ప్రసాద వితరణ మొదలగు కార్యక్రమములు అత్యంత వైభవంగా నిర్వహించారు.

# నిరుపేదల కడుపుని పెందుకే అన్న కాంటీన్లు పునరుద్ధరణ



**అమలాపురం/ముమ్మిడివరం, మేజర్ న్యూస్** : నిరుపేదల కడుపుని పెందుకే అన్న కాంటీన్లు రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించిందని ఆర్డీవో కె.మాధవి తెలిపారు. శుక్రవారం ముమ్మిడివరం అమలాపురంలో ఉన్న అన్న క్యాంటీన్ల నిర్వహణ తీరును ఆమె మున్సిపల్ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల కళ్ళలో ఆనందం చూడాలని మెనూ ప్రకారం అన్నా క్యాంటీన్లలో అల్పాహారం, మధ్యాహ్న, రాత్రి భోజన ఏర్పాట్లు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. కేంద్రాల నిర్వహణ తీరుపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడంతో పేదల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందని, పేదల ఆకలి తీర్చేందుకు పెట్టిన అన్నా కాంటీన్లను సమర్ధవంతంగా నిర్వహించేలా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అన్నా క్యాంటీన్లలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్ అందించాలని, స్వచ్ఛ మైన తాగునీరుసరఫరా చేయాలన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నా క్యాంటీన్ల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. భోజనాన్ని రుచి చూసి నాణ్యత పరిశీలించారు. పదార్థాల తయారీకి వినియోగించే సరుకులను పరిశీలించారు. క్యాంటీన్ పరిసరాలు పూర్తి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా భోజనం చేసేందుకు వచ్చిన కూలీలు, ఆటో రిక్షా నడిపేవారు, వివిధ ప్రాంతాల నుండి వివిధ పనుల పై వచ్చిన వారితో భోజనం ఎలా ఉందని ప్రశ్నించగా, భోజనం బాగుందని, కేవలం 5 రూపాయలకే భోజనం పెట్టడం సంతోషంగా ఉందని, అన్నం, పప్పు, ఒక కూర, చట్నీ ఇస్తున్నారని వారు తెలిపారు. మేను తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యమంత్రి ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అన్నా క్యాంటీన్లలోమెనూ ఖచ్చితంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవడం జరి గిందని, అదేవిధంగా నిర్వహణపరంగా ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా నిరంతర పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. ఆకలితో ఉన్న పేద వర్గాల వారికి పట్టెడన్నం పెట్టడం ద్వా రా ఎంతో సంతృప్తి సొంతమవుతుందని, ఇలాంటి ఓ మంచి కార్యక్రమంలో భాగమవుతున్న సిబ్బంది నిబద్ధత, సేవా దృక్పథంతో సేవలు అందించాలని సూచించారు. అన్నిచోట్లా అన్నా క్యాంటీన్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించినట్టు తెలిపారు. ఇబ్బందులు లేకుండా క్యాంటీన్ల నిర్వహణకు ప్రత్యేకంగా ఇన్చార్జిలకు బాధ్యతలు అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారిణి రాణి, ముమ్మిడివరం నగర పంచాయతీ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్** : వికసిత్ భారత్ స్ఫూర్తితో వెల్ది హెల్దీ హ్యాపీ స్వర్ణాంధ్ర సహకారానికి పునాది పడేలా యోగాంధ్ర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని ఆర్డీఓ దేవరకొండ అఖిల అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని ద్రాక్షారామ శ్రీ భీమేశ్వరస్వామి ఆలయంలో ఈనెల తొమ్మిదో తేదీ సోమవారం నిర్వ హించనున్న యోగ గ్రాండ్ ఈవెంట్‌కు సంబంధించి ముందస్తు ఏర్పా ట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లను చేయాలన్నారు. విధులు బాధ్యతలు అప్పగించిన అధికారులు సంపూర్ణమైన ఏర్పాట్లతో కార్యక్రమాన్ని సఫలీకృతం చేయాలన్నారు. సోమవారం ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు యోగా గురువులు యోగాభ్యాసనాలు చేస్తారన్నారు. ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో యోగాను ఆచరిస్తూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం యోగా యొక్క ఔన్నత్యాన్ని ప్రజలకు చాటి చెబుతూ ఆచరణలోకి తీసుకొని వచ్చేందుకు యోగా మాసోత్సవాలను నిర్వ హిస్తోందన్నారు. ఆరోగ్యానికి యోగ దివ్య ఔషధమన్నారు. యోగ భారతీయ వారసత్వ సంపదని మెరుగైన జీవనానికి మానసిక శారీరక ప్రశాంత తకు ఉపకరి స్తుందన్నారు నేటి పోటీ ప్రపంచంలో యోగాను ప్రతి ఒక్కరు దినచర్యలో భాగంగా ఆచరిస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని ఆమె ఆకాంక్షించారు. ప్రపంచానికి భారత్ అందించిన గొప్పవరం యోగా అని, సమకాలీన జీవన ఆరోగ్య సమస్యలకు సమగ్ర పరిష్కార మార్గం చూపుతుందన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రగాఢమైన మార్పును తీసుకొని వచ్చే యోగాను తప్పని సరిగా ఆచరిస్తూ మెరుగైన జీవనాన్ని గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో భీమేశ్వరస్వామి ఆలయ దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి భవాని, ఇన్చార్జి తాహసిల్దార్ బి.మృత్యుంజయరావు, ఉపవిద్యాశాఖ అధికారి వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి



- పరలోపేట 11వ వార్డులో మంచినీళ్లు లేక ఆరు రోజుల నుండి అవస్థలు పడుతున్న ప్రజలు
- మిట్ట మధ్యాహ్నం ఎండలో పిల్లలతో పడిగాపులు
- భారత్ విప్లవ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ డిమాండ్

**కాకినాడ, మేజర్ న్యూస్** : వేసవికాలంలో మంచినీళ్లు అందించడంలో కాకినాడ మున్సిపల్ అధికారులు ,మున్సిపల్ కమిషనర్ విఫలమయ్యారని భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ (ఆర్‌సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ తెలియజేశారు. ఈ సందర్భంగా పరలోపేట ప్రజల సమస్యలు తెలుసుకోవాలని పరలోపట వెళ్లగా అక్కడి ప్రజలు మిట్టమధ్యాహ్నం ఎండలో పిల్లలతో పడిగాపులు పడుతున్న దృశ్యాలు చూసి చెల్లించిపోయారని తెలియజేశారు. స్మార్ట్ సిటీ పేరుతో కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న నేటికీ మంచినీళ్లు అందక కాకినాడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పరలోపేట ప్రజలు దాదాపు ఆరు రోజుల నుండి మంచినీళు ్ల రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంచినీళ్లు రావాలంటే ఇంటికి 40 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నట్లు ప్రజల పేర్కొన్నారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండించిన భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ, రోజూ మంచినీళ్లు రాని పక్షంలో సోమవారం నాడు మున్సిపల్ ఆఫీస్ ముట్టడికి పిలుపిస్తున్నట్లు తెలియజేశారు.

# వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారి అన్నదాన భవన నిర్మాణానికి శుక్రవారం భీమవరంకు చెందిన సివి చంటి, శాంతి దంపతులు రూ. 1,16,000లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్‌రావు స్వామివారి చిత్రపటం అందించారు.

# యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

## – ఆర్డీవో శ్రీకర్





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** :ఈ నెల 16న నియోజకవర్గ స్థాయిలో కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి శ్రీనివాస ప్రాంగణంలో నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని ఆర్డీవో శ్రీకర్ పిలుపునిచ్చారు. ఆయన శుక్రవారం వాడపల్లిలో కార్యక్రమం నిర్వహించనున్న ప్రాంతాన్ని పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. అనంతరం తాత్కాలిక అన్నదాన షెడ్డును, స్వాతంత్ర సమరయోధుల స్థూపాన్ని పరిశీలించి డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్‌రావును వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ టి.ఆర్.రాజేశ్వరరావు, ఎంపీడీవో వెంకట్ రామన్, ఈఓపిఆర్‌డి చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు. అనంతరం ఆత్రేయపురం బస్టాండ్ ను పరిశీలించారు. గ్రామ కంఠం నుండి ఆర్టీసీకి బదలాయించేందుకు 13 సెంట్లు ఈ స్థలాన్ని పరిశీలించారు. తాసిల్దార్ రాజేశ్వరరావును వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# విజ్ఞానానికి గ్రంథాలయాలు దోహదం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : గ్రామాల్లో ఉన్న గ్రంథాలయాలు విజ్ఞానానికి ఎంతగానో దోహదపడతాయని సర్పంచ్ గెడ్డం సుధా, గ్రంథాలయ అధికారి తమ్మ నమశ్శివాయ లు అన్నారు. శుక్రవారం ఆత్రేయపురం శాఖ గ్రంథాలయంలో ఏప్రిల్ 28 నుండి ప్రారంభమైన వేసవి విజ్ఞాన తరగతులు 33 రోజులపాటు నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. వేసవి విజ్ఞాన తరగతులు విద్యార్థులకు ఏ విధంగా ఉపయోగపడ్డాయో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఈ శిక్షణ తరగతులలో కథలు చదవడం పద్యాలు నేర్చుకోవడం, చదరంగంలో మెలకువలు, జనరల్ నాలెడ్జ్ అంశాలు, తెలుగు భాష నైపుణ్యాలు మొదలైనవి బోధించడం జరిగింది. ఈ శిక్షణా తరగతులలో విశ్రాంత ఉపాధ్యాయులు కే.రత్నం రాజు, విశ్రాంత ఉద్యోగి అల్లు రామకృష్ణ, విశ్రాంత అధ్యాపకులు సిహెచ్.వి.సుబ్బరాజు, ఉపాధ్యాయులు చిప్పాడ సత్యనారాయణ, ఇందుకూరి వినయ్ కృష్ణ మొదలైనవారు విద్యార్థులకు బోధించడం జరిగింది. విద్యార్థులందరికీ అతిథులు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేయడం జరిగింది.